www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 20 (కాంప్లిమెంటరీ కాపీ) | ఆదివారం | 28.04.2024



## కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- మోడీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తరు
- 10 ఏళ్లలో బీజేపీ దేశానికి ఏం చేసింది?
- ఈసారి కాంగ్రెస్‌ను గెలిపించాలి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

రాష్ట్రంలో, దేశంలో ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే పార్టీ ఏదైనా ఉందంటే.. అది కాంగ్రెస్ పార్టీయే అని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెట్టి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

*- జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి*

2 లో..



2 లో

## ఎన్నికల డ్యూటీలో అలర్ట్ ఉండాలి

- పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ స్వాగత్ రణ్వీర్ చంద్
- జనగామలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



3 లో

## ప్రచారంలో దుసుకెళ్తున్నడు

- జోరుగా వరంగల్ అభ్యర్థి అరూరి రమేశ్ ప్రచారం
- మార్నింగ్ వాకింగ్ నుంచి సాయంత్ర వరకు బిజీబిజీ..

General News



# కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- మోడీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తరు
- 10 ఏళ్లలో బీజేపీ దేశానికి ఏం చేసింది
- ఈసారి కాంగ్రెస్‌ను గెలిపించాలి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి :** రాష్ట్రంలో, దేశంలో ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెట్టి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ నిర్వహించింది. ఈ మీటింగ్‌కు డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా కోటిరెడ్డితో పాటు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఈసారీ మళ్లీ మోడీ వస్తే దేశం ఆగం అవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఎత్తి వేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. రిజర్వేషన్లు ఎత్తి వేసే బీజేపీ కావాలా.. బీసీలకు సైతం రిజర్వేషన్లు పెంచే ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ కావాలా ఒక సారి ఆలోచించాలని సూచించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో జనగామ, భువనగిరి, ఆలేరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేశానని, పేద వృద్ధ మహిళల కోసం ఇటీవల షామీర్‌పేట్ సమీపంలో రూ.15 కోట్లతో వృద్ధాశ్రమం కట్టినని పేర్కొన్నారు. ఎంతో మంది పేదలకు ఇప్పటికీ సాయం చేస్తుంటానని వివరించారు. జనగామ మరింత అభివృద్ధి చెందాలంటే చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా గెలిపించుకోవాలన్నారు.

### దొంగ ఓట్లతో గెలిచిన పల్లా..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి దొంగ ఓట్లతో గెలిచాడని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. ఇది నిరూపిస్తానని కొమ్మూరి పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు తమ సీఎం రేవంత్‌రెడ్డిపై అవాకులు చెవాకులు పేలుతున్నాడని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే ఆయనకు మంచిదన్నారు. కాగా, కార్నర్ మీటింగ్‌కు మందు డీసీసీ కార్యాలయం నుంచి జనగామ చౌరాస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సి.హెచ్ రాజారెడ్డి, డాక్టర్ రాజమౌళి, నియోజకవర్గ సమన్వయకర్త భవానీ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, నాయకులు లింగోజీ, సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచె రాములు, డాక్టర్ పరమేశ్వర్, కొమ్మూరి ప్రశాంత్ పాల్గొన్నారు. సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు.

### ప్రోటో కాల్ రగడ

జనగామ సెంటర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో కొద్ది సేపు గందరగోళం నెలకొంది. డీసీసీ ఆఫీస్ నుంచి చౌరాస్తా వరకు ర్యాలీగా వచ్చిన వహనంలో ఎవరు పడి వారు ఉండడంతో కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కొందరు అసహనం వ్యక్తం చేశారు. లోకల్ లీడర్లలో కొందరికి ప్రోటోకాల్ తెలియడం లేదంటూ ముఖ్య అతిథి రాజగోపాల్ రెడ్డిని నిలదీస్తూ నినాదాలు చేశారు. దీంతో స్పందించిన ఆయన కింద ఉన్న జనగామ ముఖ్య నేతలకు పేర్లు పెట్టి పిలిచి స్టేజీపైకి రావలంటూ కోరారు. కాంగ్రెస్ ఓ కుటుంబమని, ఏమైనా సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్య మాట్లడుకుందామని, ప్రస్తుతం మనమంతా చాలమ కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



### ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

జనగామ, మన చౌరాస్తా : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. జనగామలో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ టి.రాజయ్య గులాబీ జెండా ఆవిష్కరించారు.




# ఎన్నికల డ్యూటీలో అప్రమత్తంగా ఉండాలి

– పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ స్వాగత్ రణ్వీర్ చంద్

**జనగామ, మన చౌరాస్తా :** లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సూచించారు. శనివారం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్, 1950 కాల్ సెంటర్ నిర్వహణ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఉప రిటర్నింగ్ అధికారి (భువనగిరి), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా మానిటరింగ్ సర్టిఫికెట్ కమిటీ (MCMC) కి సంబంధించిన పెయిడ్ న్యూస్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. పత్రికల్లో వస్తున్న వార్తలను, టీవీల్లో వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, వీడియో సర్వేలెన్స్ టీం , స్టాటిక్ సర్వేలెన్స్ టీంల పనితీరును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. సీవిజిల్ కు సంబంధించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 1950 కాల్ సెంటర్ ను సందర్శించి, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ మేరకు నమోదైన కాల్స్ అన్నింటినీ పర్యవేక్షించి, వచ్చే ప్రతి కాల్ కు తక్షణం స్పందించాలన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు, అదే విధంగా వీడియో సర్వేలెన్స్ టీమ్ లు జీపీఎస్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ కు కలెక్టర్ వివరించారు. ఆయన వెంట డీపీఆర్వో శ్రీనివాసరావు, ఈడీఎం దుర్గారావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న జనగామ జిల్లా తరిగొప్పుల మండలం సోలిపురం రైతు ఉచ్చేంతల శ్రీను కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. శ్రీను మృతికి ప్రగాఢ సానుభూతిని ప్రకడించడంతో పాటు ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పల్లా వెంట బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ , ఇతర నాయకులు ఉన్నారు.



Local News



# ప్రచారంలో దూసుకెళ్తున్న 'అరూరి'

**హనుమకొండ, మన చౌరాస్తా :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం హన్మకొండలోని భద్రకాళి బండ్‌లో వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ వారితో మమేకమయ్యారు బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉందని, అందుకు మరోసారి బీజేపీకి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సంపత్ రెడ్డి, నాయకులు నర్మెట శ్రీనివాస్, అరణ్య రెడ్డి, రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### బీజేపీలోకి చేరికలు

గ్రేటర్ వరంగల్ పరిధిలోని హసన్ పర్తి 66వ డివిజన్‌కు చెందిన జల్లి సాంబరాజు (బాక్సర్) ఆధ్వర్యంలో 200 మంది యువకులు బీజేపీలో చేరారు. వారికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మేకల అఖిల్, మేకల రాజేష్, గోనెల చరణ్, దయాకర్, కుక్కల క్రాంతి, పెద్దమ్మ నవదీప్, వీరితో 200 మంది యువకులు ఉన్నారు.

# చేర్యాల సీఐ, ఎస్ఐపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

**చేర్యాల, మన చౌరాస్తా :** ఎన్నికల కోడ్ ను పట్టించుకోకుండా అధికార కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న చేర్యాల సీఐ ఎల్.శ్రీను, ఎస్సై దామోదర్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. శనివారం చేర్యాలలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేర్యాల సిఐ, ఎస్సై ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా ఉండాలని, కానీ ఒక పార్టీకి కొమ్ము కాయడం సరైంది కాదన్నారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, గత నెల 20న కొమురవెల్లి దేవస్థాన ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి, దేవస్థాన చైర్మన్ పి.లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు మహదేవుని శ్రీనివాస్ తదితరులు ఎలాంటి అనుమతులు లేకుండా ధర్మసభ పేరుతో సభను నిర్వహించారని తెలిపారు. దీనిపై లిఖితపూర్వకమైన ఫిర్యాదు వచ్చినా కేసు కాకుండా చేశారని అన్నారు. చేర్యాల సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అనుమతులు లేకుండా సభలు నిర్వహిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకులు ఏదైనా సమస్య వచ్చి పోలీస్ స్టేషన్‌కు వెళితే బైండోవర్ చేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. ఎవరు ఏ పని మీద నైనా సీఐ, ఎస్ఐ దగ్గరికి వెళితే మీరు కొమ్మూరి ప్రతాపరెడ్డి దగ్గరికి వెళ్లారా, ఆయనను కలిసి వస్తే లేదా ఫోన్ చేయిస్తే మీ సమస్య పరిష్కారమవుతుందని అంటున్నారని ఆరోపించారు. వీరు ఇలాగే ఎన్నికల విధుల్లో కొనసాగితే సీపీఎం పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. అందుకే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాళ్లబండి శశిధర్, గొడ్డుబర్ల భాస్కర్, చేర్యాల, మద్దూరు మండలాల పార్టీ కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, దూల్మిట్ట మండల పార్టీ బాధ్యులు చొప్పరి రవికుమార్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్,





# బీఆర్ఎస్ ప్రజల పక్షపాతి

- కేసీఆర్ రోడ్ షోను సక్సెస్ చేయాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ పార్టీ ప్రజా పక్షపాతి అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వరంగల్ రోడ్ షో కార్యక్రమం సందర్భంగా తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్నాహాక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆదివారం వరంగల్ లో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వరంగల్ రోడ్ షో కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలి అని వారు పిలుపునిచ్చారు. చల్లగా ముందుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి.. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుదీర్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలనిఎర్రబెల్లి కోరారు. జల దృశ్యం నుండి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తు పల్లాలు, ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో అణిచివేతలు, ఎన్నో అవమానాలు 23 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ గారు ఎన్నడూ ఎత్తిన జెండాను దించలేదు. పట్టిన పట్టును విడవలేదు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి. ఆత్మగౌరవం దెబ్బ తిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.




# బీజేపీని ఓడించాలి

### స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, మన చౌరాస్తా :** బీజేపీని ఓడిస్తేనే దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం హనుమకొండ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు 2024 పార్లమెంట్ ఎన్నికలు కీలకమని, బీజేపీని ఓడిస్తేనే దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం నిలబడతాయన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ దేశానికి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రశాంతంగా ఉండటం ఇష్టం లేని బీజేపీ.. మత విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని తహతహలాడుతుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంగళ సూత్రానికి భద్రత ఉండదనే విధంగా ప్రధాని మోదీ నీచ రాజకీయలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పరోక్షంగా ఎత్తివేసే కుట్ర చేస్తోందన్నారు. దేశం ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఉన్నారు.

# WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




**'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.**

## సెల్ : 9676400812





# ఓటింగ్ శాతం పెంచాలి

### హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యపర్చే విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేలా స్వీప్ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలపై స్వీప్ కోర్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచేవిధంగా స్వీప్ ఆధ్వర్యంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతాన్ని పెంచేవిధంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు రెండు వారాల్లో విరివిగా చేపట్టాలన్నారు. యువ ఓటర్లు, మహిళలు, విభిన్న వర్గాలను ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలన్నారు. కళాశాలల్లో విద్యార్థులతో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలింగ్ తేదీ, ఓటు వేయడం, ఓటు ప్రాముఖ్యత ను తెలియజేస్తూ ఓటింగ్ శాతం పెరిగేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం సాగించాలన్నారు. కరపత్రాలు, హోర్డింగ్ లు, తదితర ప్రచార సాధానాలని వినియోగిస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఈ నెల 28న మహిళా సంఘాలతో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించేవిధంగా స్వీప్ కృషి చేయాలన్నారు. కార్యక్రమాలలో భాగంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు.